# కొత్త రోగం

అందంగా, అమాయకంగా వుండే చిట్టి వయసు ఎనిమిది సన్నగా, తెల్లగా, ఎంతో చలాకీగా ఉండే చిట్టిలో వారం  రోజులనుంచీ చాలా మార్పు కనబడుతోంది.

స్కూల్‌నుంచి రాగానే ఎంతో డల్‌గా  ఉంటుంది ఇదివరకటి ఉత్సాహంలేదు. హోమ్‌వర్కు పూర్తిచేయకుండానే  నిద్రలోకి జారిపో తుంది. ఇదివరకు ఆఫీస్‌నుంచి ఆలస్యముగా వచ్చిన తండ్రి పిలవగానే పరుగెత్తుకొచ్చేది. ఇప్పుడు నాలుగైదుసార్లు  పిలిస్తేకాని రావటంలేదు. అన్నం సరిగా తినటంలేదుకూడా.

చిట్టితల్లిదండ్రులిద్దరూ ఆ పాపలోని మార్పుని నిశ్శబ్దంగా గమని స్తూనే వున్నారు.

పదిరోజులు గడిచాక చిట్టి ఆరోగ్యము మరింత దిగజారిపోయింది ఇక లాభములేదని ప్రయివేటు హాస్పిటల్‌కు తీసుకువెళ్ళారు చిట్టిని.

ఆ ఎం. బి. బి. యస్. డాక్టర్ చిట్టిని అనేక పరీక్షలు చేశాడు. చిట్టి ఎందుకు అన్నం తినదో అయిదురోజులయినా ఆయనకు అంతుపట్ట లేదు. లుకేమియా అయి వుండవచ్చన్న అనుమానము కలగడంతో మరో డాక్టరుపేరు సూచించి ఆయన్ని కన్సల్టు చేయమన్నారు.

ఆ డాక్టర్ ఎండి ఆయనకు ఐదురోజులయినా చిట్టి అనారోగ్యము అసలేమిటో, అది ఎందుకు వచ్చిందో అంతుపట్టలేదు. ఆయన తనకన్నా సీనియర్ అయిన మరో డాక్టర్‌వి సిఫార్సుచేసాడు.

ఆ మూడో డాక్టర్ ఎం.డి. నే కాని ఎం. ఎస్‌డిగ్రీకూడా అదనంగా ఉన్నవాడు. చిట్టి తల్లిదండ్రులు పదిరోజులు తమ బిడ్డని ఆ డాక్టర్ నడిపే నర్సింగ్‌హోంకి తీసుకెళ్ళారు.

ఆయన చేయని పరీక్షలేదు. రక్తం, యూరిన్, స్పిట్, స్టూల్ మొదలయిన పరీక్షలుచేసి ఎక్స్‌రేకూడా తీయించి చూశారు.

"నా సర్వీసులో ఇలాంటికేసు ఇదే మొదలు మీ చిట్టికి ఇలా అన్నం అంటే హితవు లేకపోవడానికి కారణం యేమిటో నాకు అర్థము కాలేదు.... ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ దగ్గరికి తీసుకెళ్ళండి" చెప్పారాయన

ఆ మాటలు వినగానే చిట్టి తల్లిదండ్రులిద్దరి గుండెల్లో పేరుకొంటున్న విచారం నాలుగింతలైంది. ఆలస్యము చేయకుండా సరాసరి ఉస్మానియాకి చిట్టిని తీసుకెళ్ళారు.

ఆమెకు అన్నం హితవు పోయిందని నయానకాని, భయానకాని అన్నము తినిపించలేక పోతున్నారని విని, చిల్డ్రన్ వార్డులోని ఆ కుర్ర డాక్టర్ ఆమెని పరీక్షించాడు

"వెరీసింపుల్. స్కూల్ మాన్పించండి" చెప్పాడు.

"స్కూల్‌కి వెళ్ళే "మిడ్ డే మీల్" తప్పదు కదా? ఇక అన్నం ఎక్కడ సయిస్తుంది? అందుకు" చెప్పాడు ఇలాంటి అనేక వందల కేసులని గత నెలగా చూస్తున్న ఆ కుర్ర డాక్టర్.

## పొట్టి చేవ్రాలు కత

"అయ్యా, అయ్యా మన ముఖ్య అమాత్యులవారు ఆకస్మిక ఆశ్చర్య తనిఖీ చేయుటకు మన కార్యాలయమునకు ఏతెంచిరి" బంట్రోతు ఉప ముఖ్య వాస్తువేత్త (డిప్యూటీ చీఫ్ ఇంజనీర్) తో చెప్పెను.

ఉ. ము. వా. లేచి ముఖ్య అమాత్యులవారి వద్దకు వెళ్ళేసరికి అచట ముఖ్య వాస్తువేత్త (చీఫ్ ఇంజనీర్) సిద్ధముగ యుండెను.

ముఖ్య అమాత్యులవారు తొలుత ఆ కార్యాలయపు ఉపహారఫలహార శాలను సందర్శించి, అచట గుప్తగా కూర్చుని సంభాషించుకొను ఉద్యో